ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
వికారాబాద్ - మేడ్చల్
జిల్లాల వార్తలు
5
మంగళవారం 29 అక్టోబరు 2024



ఫైర్‌కు రూ.3 వేలు పోలీస్‌కు రూ.4 వేలు

టపాసుల షాప్ ఏర్పాటుకు ముట్టచెప్పాల్సిందే

చలానా చెల్లిస్తున్నామంటూ చిరువ్యాపారుల ఆవేదన



7

కీచక అధ్యాపకుడు!

విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

పెద్దేముల్ కళాశాలలో ప్రజాసంఘాల ధర్నా

పోలీసులకు ఫిర్యాదు.. పోక్సో కేసు నమోదు

7



గృహయోగం!

వచ్చేనెలలో లబ్ధిదారుల గుర్తింపు



ప్రత్యేక యాప్‌ను రూపొందించిన ప్రభుత్వం

తాండూరు డివిజన్‌కు మొత్తం 7వేల గృహాలు

దీపావళి తర్వాత భూమి పూజలు.. ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు

7

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

» మేడ్చల్ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

మేడ్చల్ ప్రతినిధి/వికారాబాద్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి) : ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులను దారుల నుంచి 119 దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, ఆర్డీవో వాసుచంద్ర, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా అక్టోబర్ 29న(మంగళవారం) బూత్ స్థాయిల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్ నియోజకవర్గంలోని 1133 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శింపచేయాలని ఆయన తెలిపారు. అదే విధంగా మేడ్చల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 71 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, రెవెన్యూ అధికారిణి హరిప్రియ ఫిర్యాదులు స్వీకరించారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

మాస్టర్ ప్లాన్ సర్వే శ్రీకారం

» నేడు తాండూరుకు రానున్న ప్రత్యేక బృందం

తాండూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): 2050 మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఈనెల 26 నుంయి ప్రారంభం కావాల్సిన డ్రోన్ సర్వే మంగళవారం (నేటి) నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి టౌన్‌ప్లానింగ్ అధికారులు ఏర్పాట్లు చేశారు. భవిష్యత్ ప్రణాళిక దృశ్య డ్రోన్ సర్వే చేపడుతున్నట్లు టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆర్‌జేడి నర్సింహారెడ్డి ఈనెల 19వ తేదీన తాండూరులో పర్యటించిన సమయంలో ప్రకటించారు. ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ టౌన్ ప్లానింగ్ కార్యాలయం నుంచి సాంకేతిక సిబ్బంది తాండూరుకు రానున్నారు. అమృత్ 2.0లో మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా ఈ డ్రోన్ సర్వే ద్వారా పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీలు, పార్కు స్థలాలు ప్రత్యేకంగా గుర్తించనున్నారు. వారం రోజుల పాటు సర్వే కొనసాగనుంది.

సీఎంఆర్ అప్పగించడంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు వెనకబడిపోయారు. సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) సరఫరాకు మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉండగా, ఆ లోపు లక్ష్యం పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. సీఎంఆర్‌ను సకాలంలో ప్రభుత్వానికి సరఫరా చేయడంలో మిల్లర్లు విఫలమవుతూనే ఉన్నారు. త్వరితగతిన సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేసేలా సంబంధిత అధికారులు మిల్లర్లపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తీసుకువస్తున్నా ఆశించిన ప్రగతి మాత్రం కనిపించడం లేదు.



సీఎంఆర్ లక్ష్యం చేరేనా?



మూడు రోజులే గడువు

మొండికేస్తున్న మిల్లర్లు.. పట్టని అధికార యంత్రాంగం

వికారాబాద్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యం ఈసారి కూడా నిర్దేశించిన గడువులోగా చేరుకునే కనిపించడం లేదు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వానాకాలం, యాసంగి సీజన్లలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ప్రభుత్వం జిల్లాలోని రైస్ మిల్లర్లకు కేటాయించింది. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యం అందజేసేందుకు ఎఫ్‌సీఐ అధికారులు ఈనెల 31వ తేదీ వరకు గడువు విధించారు. సీఎంఆర్ సరఫరా చేసేందుకు మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉండగా, ఆ లోపు లక్ష్యం పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు.

ఎప్పుడూ వెనకబాటే...

నిర్దేశించిన గడువులోగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ అప్పగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యానాయక్ పలుమార్లు సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో

మిగతా 8వ పేజీలో...

నియామకం

పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడిగా నరేందర్



వికారాబాద్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడిగా వికారాబాద్ పట్టణానికి చెందిన ఊట్ల నరేందర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి ఆయనకు నియామక పత్రం అందజేశారు. పద్మశాలి సమాజ ఐక్యతకు, సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. తనపై ఎంతో నమ్మకంతో సంఘం జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు మురళి, తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా బాధ్యులకు నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా చంద్రశేఖర్



ఘట్‌కేసరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా బి చంద్రశేఖర్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా పని చేసిన ఎండీ సాబేర్‌అలీ నిజాంపేట్ కమిషనర్‌గా బదిలి అయ్యారు. ఆయన స్థానంలో మీర్‌పేట్ కమిషనర్‌గా పని చేసిన బి చంద్రశేఖర్ ఘట్‌కేసర్ బదిలీపై వచ్చారు. ఛైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్‌ఛైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు, ఉద్యోగులు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని నూతన కమిషనర్ చంద్రశేఖర్ అన్నారు.

నాగారం కమిషనర్‌గా భాస్కర్‌రెడ్డి

కీసర రూరల్, (ఆంధ్రజ్యోతి) : నాగారం మున్సిపల్ కమిషనర్‌గా భాస్కర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. దేవర కొండ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన నాగారం మున్సిపల్ కమిషనర్‌గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



కమిషనర్‌ను సన్మానిస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



కాటన్‌మిల్‌లో పత్తిని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్, సీసీఐ బృందం

పత్తి కొనుగోలులో ఆలస్యం ఎందుకు?

» నేటి నుంచి కొనుగోళ్లు చేపట్టాలి

» జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని పరిశీలించిన సబ్ కలెక్టర్

తాండూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు పత్తి కొనుగోలుకు సీసీఐ ముందుకు వచ్చింది. 28న ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'పడిపోతున్న పత్తి దర' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే సీసీఐ అధికారులు నేటి(మంగళవారం) నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభిస్తున్నామని 'ఆంధ్రజ్యోతి'తో తెలిపారు. మూడు రోజులుగా పత్తి కొనుగోళ్ల ప్రారంభించేందుకు తాండూరులోనే ఉన్నామని పత్తి తేమ శాతం తక్కువగా వస్తున్నందున ప్రారంభించలేక పోయాయమని వెల్లడించారు. సోమవారం యాలాల మండలం దౌలాపూర్‌లోని శోభం కాటన్ మిల్‌ను, లక్ష్మీరాయణపూర్‌లోని మరో కాటన్ మిల్‌ను సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, సీసీఐ బృందంతో కలిసి పరిశీలించారు. పత్తి కొనుగోలు ప్రక్రియ ఎందుకు ఆలస్యం అవుతుందని సీసీఐ బృందాన్ని ప్రశ్నించారు. నిబంధనల మేరకు వెంటనే పత్తిని కొనుగోళ్లు చేపట్టాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. మరో పదిహేను రోజుల్లో సీజన్ ముగుస్తున్నందున అప్పుడు ఏర్పాటు చేస్తే ఎలాంటి ఉపయోగం ఉండదని రైతులు సబ్‌కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. సబ్ కలెక్టర్ ఆదేశాలతో నేటి నుంచి కొనుగోళ్ల ప్రారంభిస్తామని సీసీఐ అధికారులు సబ్ కలెక్టర్‌కు హామీ ఇచ్చారు.

కేటీఆర్, హరీశ్‌లు జైలుకెళ్లడం ఖాయం

» శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ » సర్పన్‌పల్లి ప్రాజెక్టులో చేపపిల్లల విడుదల

వికారాబాద్/మోమిన్‌పేట్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కేటీఆర్, హరీశ్‌రావులు భవిష్యత్తులో జైలుకు వెళ్లడం ఖాయమని స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న చేపపిల్లలను సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని సర్పన్‌పల్లి ప్రాజెక్టులో వదిలి మాట్లాడారు. మత్స్యకారులకు ఆర్థికంగా అండగా ఉండడానికే రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై చేప పిల్లలను చెరువులు, ప్రాజెక్టుల్లో విడుదల చేస్తుందన్నారు. మత్స్యకారులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. అవసరమైన చోట మత్స్యకార భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేసుకోవాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలోని

మిగతా 8వ పేజీలో...



సర్పన్‌పల్లి ప్రాజెక్టులో చేపపిల్లలు వదులుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్, నాయకులు

స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

వికారాబాద్/కొడంగల్ రూరల్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.8300 కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్ పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ పట్టణంలో విద్యార్థులతో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ. గత ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని ఈ ప్రభుత్వమైన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్‌లో ఉండే విద్యార్థులకు మంచి సదుపాయాలు కల్పించాలని, కళాశాల యాజమాన్యాలు ఫీజురీయింబర్స్‌మెంట్‌కు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కొడంగల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్, నియోజకవర్గ అధ్యక్షుడు రాజుగౌడ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఇంత వరకూ స్కాలర్‌షిప్‌లు ఇవ్వక పోవడం దారుణమన్నారు. వెంటనే స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



వికారాబాద్‌లో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించిన ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు



విలీన గ్రామాలను వీడని ఇక్కట్లు

బిల్లులు రాక ఆందోళనలో కాంట్రాక్టర్లు

» అభివృద్ధి పనులు చేసి ఏళ్లుగా ఎదురుచూపులు

» జీపీ అకౌంట్లలో డబ్బులున్నా డ్రా చేయలేని దుస్థితి



మేడ్చల్ ప్రతినిధి, అక్టోబర్ 28(ఆంధ్రజ్యోతి) : మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లో ఇబ్బందులు తొలగడం లేదు. గ్రామాలను విలీనం చేసే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం సరైన గైడ్‌లైన్స్‌ను ఇవ్వకపోవడంతో అధికారులు కూడా ఇబ్బందులకు గురౌతున్నారు. జిల్లాలో రింగురోడ్డు లోపల, రింగు రోడ్డుకు సమీపంలో ఉన్న 28 గ్రామాలు మున్సిపాలీటీల్లో విలీనం అయ్యాయి. విలీనమైన గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద పలు పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు ప్రస్తుతం ఇబ్బందులకు గురౌతున్నారు. అంగట్లో అన్నీ ఉన్నా... అల్లుడి నోట్లో శని ఉన్నట్లుగా తయారైంది కాంట్రాక్టర్ల పరిస్థితి. గ్రామ పంచాయతీ అకౌంట్లలలో డబ్బులు ఉన్నా డ్రా చేయలేని పరిస్థితి నెలకొంది. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద అభివృద్ధి పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌లు డబ్బుల కోసం దాదాపు రెండు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడంతో గ్రామ పంచాయతీ అకౌంట్‌లలో డబ్బులు జమ అయ్యాయి. బిల్లులు రాసేందుకు గ్రామ పంచాయతీ అధికారుల చేతిలో ఏమిలేక పోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. విలీన గ్రామపంచాయతీలకు సంబంధించిన రికార్డులను ఇప్పటికే ఎండీవోలకు అప్పగించడంతో పాటు తమ వద్ద ఎటువంటి రికార్డులు లేవని తామేమి చేయలేమని పంచాయతీ అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఇటు మున్సిపల్ అధికారులు కూడా ప్రభుత్వం నుంచి ఇంకా మాకు ఎటువంటి గైడ్‌లైన్స్ రాలేదని పేర్కొంటున్నారు. తమ బిల్లులను ఎవరిని అడగాలో తెలియక కాంట్రాక్టర్లు అయోమయానికి గురౌతున్నారు. ఇన్ని రోజులు కేంద్రం నిధులు విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు పడ్డాం... ఇప్పుడు నిధులు విడుదల అయిన తర్వాత కూడా ఇదేమి తలనొప్పని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు రూ. 2కోట్ల మేర ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేసిన కాంట్రాక్టర్లకు రావాల్సి ఉంది.

కమిషనర్లతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం

విలీన గ్రామపంచాయతీల్లో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్య మా దృష్టికి వచ్చింది. మున్సిపల్ కమిషనర్‌లను పిలిపించి మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటాం.

- రాధికా గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్

కొడంగల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

కొడంగల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ ప్రాంత అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సిటిజన్ క్లబ్ ఆవరణలో నూతన ఐబీ భవన నిర్మాణానికి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్‌లతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నారన్నారు. మద్దూర్ నూతన మున్సిపాలిటీ ఏర్పాటుతో అన్నీ విధాలుగా అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శివప్ప, శంకర్‌నాయక్, ఆసిఫ్‌ఖాన్, దాము, బాల్‌రాజ్, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి, డీఈ సురేశ్ పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: అభ్యాగులకు అండగా సీఎంఆర్ఎఫ్ దోహదపడుతుందని తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. రూ.65 లక్షలతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవనం, రూ.27 లక్షలతో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశమై పలు సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బిందు సేద్యం పరికరాల పంపిణీలో పాల్గొన్నారు. అలాగే సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, వెంకట్రాములుగౌడ్, అంజిలిరెడ్డి, నర్సిములునాయుడు పాల్గొన్నారు.



నూతన ఐబీ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న తిరుపతిరెడ్డి

మేడ్చల్‌లో పలువురు అధికారుల బదిలీలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి 28(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లాలో పలువురు జిల్లా అధికారులు బదిలీ అయ్యారు. జెడ్పీ సీఈవో దిలీప్ కుమార్ బదిలీపై నిజామాబాద్ కమిషనర్‌గా వెళ్లాడు. శంకర్ కుమార్ హనుమకొండ నుంచి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు పరిశ్రమశాఖ అధికాగారి బదిలీపై రాగా, జిల్లా శిశు సంక్షేమ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కృష్ణారెడ్డి బదిలీపై యాదాద్రి-భువనగిరి జిల్లా, భువనగిరి ఆర్డీవోగా బదిలీపై వెళ్లారు.

కీసర ఆర్డీవో సిరిసిల్లకు..

కీసర: కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి బదిలీ అయ్యారు. సాధారణ బదిలీలో భాగంగా ఆయనను సిరిసిల్లకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా మేడ్చల్ జిల్లా గనులు, భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్(డిప్యూటీ కలెక్టర్ హోదా) సైదులు కీసర ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టనున్నారు.

మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే సన్మానం



తాండూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా‌స్‌రెడ్డిని సోమవారం తాండూరు ఎమ్మెల్యే మనోహ‌ర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ ఉన్నారు.

కండలరాయుళ్ల పోటీల్లో ప్రథమస్థానం



శంకర్ సింగ్

మేడ్చల్‌టౌన్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): ఇటీవల నగరంలో కండలరాయుళ్లకు నిర్వహించిన మాస్టర్ క్లాసిక్ కండలరాయుళ్ల మానియ మాస్టర్స్ పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన ఎక్స్‌ట్రీమ్ ఫిట్‌నెస్ జిమ్ కోచ్ శంకర్‌సింగ్ ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. దీంతో పాటు అంతర్జాతీయ స్థాయి పోటీల ఎంపికల భాగంగా త్వరలో బెంగళూరులో నిర్వహించే సెలక్షన్ పోటీలకుసైతం ఆయన ఎంపికయ్యారు. ఈ మేరకు ఎక్స్‌ట్రీమ్ ఫిట్‌నెస్ జిమ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి శంకర్ సింగ్‌తో కలిసి కండరాయుళ్లు ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.

భూకుంభకోణంపై లోతైన విచారణ చేయాలి

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లాలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమంగా కొల్లగొట్టిన వేల కోట్ల విలువచేసే భూములపై ఈడీ మరింత లోతుగా విచారణ చేపట్టాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. సీనియర్ ఐఏఎస్ అధికారి, రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ అమోయ్‌కుమార్ హయాంలో జరిగిన భూముల బదలాయింపులు అతని వెనకాల ఉన్న బడా నేతలెవరనేది ఈడీ నిగ్గుతెల్చాలన్నారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతి ప్రతినిధితో మాట్లాడారు. ధరణిని అడ్డుపెట్టుకుని అప్పటి ప్రభుత్వంలో పెద్దలు, అధికారులు కలిసి ఈ కుంభకోణానికి తెరలేపారన్నారు. పటేల్‌గూడ? వట్టినాగులపల్లిలోన్లి శంకర్‌హిల్స్‌లో ప్లాట్ల కొనుగోలుదారులిచ్చిన ఫిర్యాదులు, భూముల బదలాయింపులపై కూడా విచారణ చేయాలన్నారు. జిల్లాలో అప్పటి ప్రభుత్వంలో అనేక చోట్ల విలువైన భూములపై అందుతున్న పిర్యాదులపై విచారణ వేగవంతం చేయాలన్నారు. అలాగే జిల్లాలో ప్రభుత్వ, దేవాదాయ, ఎవాక్యూ ప్రాపర్టీకి సంబంధించిన భూముల్లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కొంగరకలా‌న్‌లో కలెక్టరేట్ ఎదుట ఉన్న వంద ఎకరాల భూములు తప్పుడు పత్రాలతో ఇతరులకు కట్టబెట్టారని మండిపడ్డారు. ఈడీ అధికారులు అడిగితే తమ దగ్గరున్న ఆధారాలను ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని రంగారెడ్డి తెలిపారు.

ఒకేరోజు ఒకే కాలనీలో ఐదుగురి మృతి

- ముగ్గురు అనారోగ్యంతో ఇద్దరు రోడ్డుప్రమాదంలో..
- పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో విషాదం

ఘట్‌కేసర్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): వివిధ కారణాలతో ఒకే కాలనీలో ఒకే రోజు ఐదుగురు మృతిచెందారు. ఈ ఘటన మేడ్చల్-మాల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ లక్ష్మీనర్సింహస్వామి కాలనీలో సోమవారం జరిగింది. కాలనీకి చెందిన మేడబోయిన ఎట్టయ్య(68) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. చెంచెల శ్రీనివాస్(60), తులసీరాం నాయక్(58) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే కాలనీలో గైక్వాడ్ దీపక్(50), అతడి అల్లుడు పరమేశ్‌లు సదాశివపేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఇందులో ఎట్టయ్య, శ్రీనివాస్, తులసీరాం అంత్యక్రియలు సోమవారం సాయంత్రం పూర్తి చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దీపక్ అంత్యక్రియలు సోమవారం రాత్రి నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. పరమేశ్ అంత్యక్రియలను మహారాష్ట్రలో నిర్వహించేందుకు తీసుకెళ్లినట్లు కాలనీవాసులు తెలిపారు. 24గంటల వ్యవధిలో ఒకే కాలనీకి చెందిన ఐదుగురు మృతిచెందడంతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాలనీలో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు చావు డప్పు శబ్దాలతో కాలనీవాసులు ఉలిక్కిపడ్డారు. మృతుల అంతిమ యాత్రల్లో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రెడ్డియానాయక్, కౌన్సిలర్లు రాజశేఖర్, సాయిరెడ్డి, ఆయా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీసీఐ ఫ్యాక్టరీలో పీఎఫ్‌పై స్పెషల్ డ్రైవ్

సద్వినియోగం చేసుకోవాలన్న అధికారులు



ఫ్యాక్టరీలో పీఎఫ్‌పై ఫిర్యాదు చేస్తున్న కార్మికులు

తాండూరు రూరల్, అక్టోబర్ 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కరన్‌కోట్ గ్రామ శివారులో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఫ్యాక్టరీలో ప్రావిడెంట్ ఫండ్(పీఎఫ్)పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీఎఫ్ రాష్ట్ర కార్యాలయం నుంచి రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి బాలకృష్ణ, సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం సీసీఐ ఫ్యాక్టరీలో క్యాంప్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీఐ ఫ్యాక్టరీలో పని చేస్తున్న ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికుల పీఎఫ్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రెండు రోజులపాటు జరిగే స్పెషల్ డ్రైవ్‌ను కార్మికులు ఉపయోగించుకోవాలని సూచించారు. కంపెనీలో వివిధ విభాగాల్లో ఉన్న కాంట్రాక్టర్లు క్యాంప్‌కు రాకపోవడంపై అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. యజమాన్యం, కాంట్రాక్టర్లు సమన్వయంతో ఉంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ క్యాంప్‌లో 200 మంది కార్మికులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు.

ఫైర్‌కు రూ.3 వేలు పోలీస్‌కు రూ.4 వేలు

- టపాసుల షాప్ ఏర్పాటుకు ముట్టచెప్పాల్సిందే
- చలానాలు చెల్లిస్తున్నా.. ఇదే తంతు అంటున్న చిరు వ్యాపారులు
- దీపావళి పండగకు ఏటా తప్పని దోపిడీ



టపాసుల దుకాణం ఏర్పాటు కోసం చిగుళ్లపల్లి మైదానంలో మార్కింగ్ చేస్తున్న నిర్వాహకులు

వికారాబాద్, అక్టోబర్ 28(ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినాన్ని అధికారులు వ్యాపారంగా మలుచుకుంటున్నారు. పేద, మధ్య తరగతికి చెందిన యువకులు పండగ సందర్భంగా టపాసుల దుకాణాలు పెట్టి నాలుగు రాళ్లు సంపాదించుకుందామనుకుంటే దాంట్లో కూడా పలువురు అధికారులు కక్కుర్తి చూపిస్తున్నారు. ఏటా ఇదే తంతు జరుగుతున్నా వ్యాపారంలో ఇబ్బంది రావొద్దని వారు సైతం వాళ్లు ఎంత అడిగితే అంత ఇస్తూ పోతున్నారు.

చిగుళ్లపల్లి మైదానంలో దుకాణాలు

వికారాబాద్ పట్టణంలోని చిగుళ్లపల్లి మైదానంలో ప్రతీ సంవత్సరం టపాసుల దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం స్థలానికి రూ. 6 వేలు, మున్సిపాలిటీకి చలానా రూ.2,500, ఫైర్స్ విభాగం చలానా రూ.500లు చెల్లించి ఆర్డీవో, పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకుంటూ వ్యాపారం చేస్తున్నారు. మొత్తంగా అక్కడ ప్రతీ సంవత్సరం 30 నుంచి 35 షాపుల వరకు పెట్టి వ్యాపారం చేస్తుంటారు. అయితే ఇందులో ఎక్సైజ్, పోలీసు శాఖకు చెందిన కింది స్థాయి సిబ్బంది చేతివాటం చూపుతున్నట్లు తెలుస్తోంది. 3, 4 రోజులు నిర్వహించుకునే ఈ వ్యాపారంలో కూడా చేతులు చాపుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

సుమారు రూ.3 లక్షల పైమాటే

పట్టణానికి చెందిన ఓ వ్యాపారి చిగుళ్లపల్లి మైదానంలో టపాసుల దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు అన్నీ తీసుకున్నారు. అయితే పోలీస్ శాఖలో కొందరికి రూ.4 వేలు, ఫైర్ శాఖలో రూ.3 వేలు అదనంగా ఇవ్వాల్సి వచ్చిందని, వ్యాపారం చేసే సమయంలో ఈ డబ్బులు ఇవ్వకపోతే ఇబ్బందులకు గురి చేస్తారని ఆ వ్యాపారి వాపోయాడు. అయితే కింది స్థాయి సిబ్బంది సైతం మాకు ఏం దొరుకుతాయి సంవత్సరానికి ఒక్క సారి ఇప్పుడు ఇవ్వకపోతే మరెప్పుడు ఇస్తారంటూ లైసెన్సుల కోసం వచ్చే వారి వద్ద చేతులు చాస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించేందుకు కూడా ఒకషాప్‌కు ఇంత ఇస్తారా? అని వసూలు చేస్తున్నట్లు సమాచారం.ఏమొత్తంగా 34 షాపులకు కలిపి సుమారు రూ.3 లక్షల వరకు లంచాల రూపంలో వసూలు చేస్తున్నారని ఆ చిరువ్యాపారులు మండిపడితున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు వ్యాపారుల వద్ద అధికారులు చెయి చాచకుండా చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు.

తాండూరులో అధికారుల తనిఖీలు



దుకాణాలను తనిఖీ చేస్తున్న ఫైర్ సేఫ్టీ అధికారులు

తాండూరు: హైదరాబాద్‌లో టపాసుల దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో సోమవారం తాండూరు పట్టణంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను తాండూరు ఫైర్ స్టేషన్ ఇన్చార్జి జలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఆయా దుకాణాలలో వ్యాపారులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తున్నారా? అనే విషయాన్ని పరిశీలించారు. తాండూరు పట్టణంలో ఆన్‌లైన్ ద్వారా 13 దుకాణాల ఏర్పాటుకు అనుమతి తీసుకున్నారు. దుకాణాల వద్ద తప్పనిసరి అగ్నిమాపక పరికాలు, వాటర్ డ్రమ్, ఇసుక బకెట్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని దుకాణాదారులకు సూచించారు.

ఎన్‌టీఆర్ జీఈఎస్‌టీని సద్వినియోగం చేసుకోవాలి

- డిసెంబరు 8న ప్రవేశ పరీక్ష
- ఎన్టీఆర్ విద్యాసంస్థల డీన్ ఎన్.వీ. రామారావు



మొయినాబాద్ రూరల్, నవంబర్28(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ విద్యాసంస్థల ఉపకార వేతనం కోసం డిసెంబరు 8న బాలికా విద్యా స్కాలర్‌షిప్(జీఈఎస్‌టీ) పరీక్షను మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్ సమీపంలోని గండిపేట చెరువు సమీపంలోని ఎన్టీఆర్ విద్యాసంస్థల్లో నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల డీన్ ఎన్‌వీ. రామారావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టీ ఆధ్వర్యంలో ప్రతిభాంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలను అందిస్తున్నట్లు ట్రస్టీ చైర్మన్ నారా భువనేశ్వరి ప్రకటించినట్లు తెలిపారు. ఇందుకు గాను అర్హులను ఎంపిక చేసేందుకు పరీక్షను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షకు 10వ తరగతి చదివే బాలికలు అర్హులన్నారు. మొదటి పది ర్యాంకులు సాధించిన వారికి నెలకు రూ.5 వేల, తర్వాతి 15 ర్యాంకులు సాధించిన వారికి నెలకు రూ.3 వేల చొప్పు ఇంటర్ పూర్తయ్యే వరకు ఉపకార వేతనం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు 7660002627 నంబరుకు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. జేయిఇ మెయిన్, నీట్, సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్‌తో పాటు ఇంటర్, డిగ్రీ కోర్సులకు సిద్ధం కావాలనుకునే ప్రతిభవావంతులైన బాలికలకు నాణ్యమైన విద్యతో, ఆర్థిక సాయం అందించడానికి, ప్రతిభవంతులను గుర్తించేందుకు ఎన్టీఆర్ విద్యసంస్థలు ప్రతీ ఏడాది ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

కీచక అధ్యాపకుడు!

- విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన
- పెద్దేముల్ కళాశాలలో ప్రజాసంఘాల ధర్నా
- పోలీసులకు ఫిర్యాదు.. పోక్సో కేసు నమోదు



సమస్యను తెలుసుకుంటున్న ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొమ్ము రజిత

పెద్దేముల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): విద్యాబుద్ధులు చెప్పాల్సిన అధ్యాపకుడు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ప్రజాసంఘాలు స్పందించడంతో కటకటాల పాలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిందీ అధ్యాపకుడిగా పనిచేస్తున్న జమీల్ ఇటీవలే ప్రభుత్వ అధ్యాపకుడిగా రెగ్యులరైజ్ అయ్యాడు. కొన్ని రోజులుగా విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నాడనే విషయం బయటకు వచ్చింది. దీంతో ఆగ్రహానికి గురైన ప్రజా సంఘాలు, యువజనసంఘాల సభ్యులు సోమవారంకళాశాల ఆవరణలో ఆందోళనకు దిగారు. అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న అధ్యాపకుడిని శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు వెంటనే అతడిపై కేసునమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. విషయం తెలిసి రాష్ట్ర ప్రిన్సిపల్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొమ్ము రజిత, జిల్లా నోడల్ ఆఫీసర్ అక్కడికి చేరుకుని విచారణ జరిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు కళాశాల వద్దకు చేరుకుని ధర్నా చేస్తున్న వారిని సముదాయించారు. ఫిర్యాదు చేస్తే తాము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసులు ముందు జాగ్రత్తచర్యగా జమీల్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రజాసంఘాలు, యువజన సంఘాల సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధిత విద్యార్థిని కూడా రాతపూర్వక ఫిర్యాదు చేయడంతో జమీల్‌పై లైంగిక వేధింపుల, పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ గిరి తెలిపారు.

ఎల్ఐసీ ఏజెంట్ల కమీషన్‌ను తగ్గించే నిర్ణయాన్ని పునఃసమీక్షించాలి



ధర్నా చేస్తున్న ఏజెంట్లు

వికారాబాద్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎల్ఐసీ ఏజెంట్ల కమీషన్‌ను తగ్గించే నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని 1964 లియాఫీ వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎన్ చారి అన్నారు. ఐఆర్‌డీఏ అవలంబిస్తున్న నిరంకుశ వైఖరిని నిరసిస్తూ సోమవారం స్థానిక ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. 50 ఏళ్ల కిందట నిర్ణయించిన కమీషన్‌ను తగ్గించాలనే నిర్ణయాన్ని వెంటనే పున: సమీక్షించాలని, పాత కమీషన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లియాఫీ నాయకులు శ్రీనివాస్, మాణిక్‌రెడ్డి, సుదర్శనం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

పూడూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహిళా సమాఖ్య ఉద్యోగులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మండల, జిల్లా మహిళా సమాఖ్యా కార్యాలయాల్లో 23ఏళ్లుగా అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్లుగా ఫుల్‌టైం విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సమయంలోనే తమకు కనీస వేతనం అమలు చేస్తూ ఉద్యోగ భద్రత కల్పిస్తూ సర్క్యూలర్ నంబర్-261ను 2013లో జారీ చేసి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేశారన్నారు. తెలంగాణ ఏర్పాటుతో అది మధ్యంతరంగా నిలిచిపోయిందన్నారు. మళ్లీ ఆ ఫైల్‌ను ప్రిపేర్ చేసి ఎంఎస్‌సీల మాదిరిగా వేతనం ఇవ్వాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో అధ్యక్షుడు చిరంజీవి, సుధాకర్, ప్రశాంత్, మంజుల, నసీమా, భాగ్య, సునీత పాల్గొన్నారు.

డీఏలు, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

తపస్ ఆధ్వర్యంలో నిరసన



తహసీల్దార్ ముంతాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న తపస్ నాయకులు

కడ్తాల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): డీఏలు, పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, పీఆర్‌సీ ప్రకటించి అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కడ్తాల మండల కేంద్రంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ధర్మాగ్రహ దీక్షలో భాగంగా భోజన విరామ సమయంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ముంతాజ్‌కు అందజేశారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి రావాల్సిన పెన్షన్, సరెండర్, మెడికల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష్ కుమార్, మల్లికార్జున్, నాయకులు భాస్కర్‌గౌడ్, సుమరంజిత, తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి: సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తలకొండపల్లి తహసీల్దార్‌కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తపస్ నాయకులు శ్రీనివాస్, సుజాత, మహేశ్,రవికుమార్, రమేశ్, మమత, సీత, రాధ, శ్రావణి పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

చేవెళ్ల, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షుడు ఘనపురం సురధీర్ కోరారు. సోమవారం ఈ మేరకు చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్యకు వినతి ప్రతం అందించారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను సత్వరమే ప్రకటించాలన్నారు. పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలుచేయాలని కోరారు. కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు మోర లక్ష్మణ్, చేవెళ్ల మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, హరిశంకర్, రవి తదితరులు ఉన్నారు.

పెట్టుబడిని తగ్గించి దిగుబడి పెంచాలి



రైతులకు అవార్డులను అందజేస్తున్న పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ మతూర్

షాబాద్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): రైతులు పెట్టుబడి తగ్గిస్తూ దిగుబడి పెంచాలని భారతీయ నూనెగింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె. మతూర్ అన్నారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్, హైదరాబాద్, భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో రబీ నూనె గింజల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధిక దిగుబడినిచ్చే కుసుమ సాగులో యాంత్రికరణ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కుసుమ సాగులో యాంత్రీకరణ, ఆధునిక పరిజ్ఞాన, యాజమాన్య పద్ధతులు పాటిస్తూ పెట్టుబడులు తగ్గిస్తూ మంచి దిగుబడి సాధించిన మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి, రేగడిదోస్వాడ గ్రామానికి చెందిన రాజారత్నంను ఉత్తమ రైతులుగా గుర్తించి వారిని సన్మానించి, అవార్డులను అందజేశారు. కుసుమ సాగును ప్రోత్సహించిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్‌ను అభినందించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ సతీస్‌కుమార్, డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

గృహయోగం!

- నవంబరులో లబ్ధిదారుల గుర్తింపు
- ప్రత్యేక యాప్‌ను రూపొందించిన ప్రభుత్వం
- నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- తాండూరు డివిజన్‌కు మొత్తం 7వేల గృహాలు
- దీపావళి తర్వాత నిర్మాణానికి భూమి పూజలు
- ఇప్పటికే పూరైన ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు



ఇందిరమ్మ ఇళ్ల మోడల్

తాండూరు, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ హామీ మేరకు త్వరలోనే పేదల సొంతింటి కల నెరవేరనుంది. ఈ మేరకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకి సంబంధించి శనివారం జరిగిన కేబినేట్ సమావేశంలో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రామాలు, పట్టణాల్లో సొంతిల్లు లేని అర్హులను ఇందిరమ్మ కమిటీల ద్వారా గుర్తించనున్నారు. అందులో భాగంగా దీపావళి తర్వాత నవంబర్ 1, 2 తేదీల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజలు సైతం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాలల్లో గ్రామ యూనిట్‌గా పట్టణాల్లో వార్డు యూనిట్‌గా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు ప్రక్రియ పూర్తియింది. తాండూరు డివిజన్ పరిధిలో తాండూరుతో పాటు కొడంగల్ నియోజకవర్గం ఉన్నాయి. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొత్తం 7వేల ఇళ్లు మంజూరు కానున్నాయి. ఇంటి స్థలం ఉన్నట్లయితే యూనిట్ కాస్టుగా రూ. 5 లక్షలు, స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం దశల వారీగా ఆర్థిక సాయం అందజేస్తుంది. గృహ నిర్మాణ శాఖ ద్వారా పరిశీలించి మూడు దశల్లో పేమెంట్ ఇవ్వనున్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ఇందిరా అవాస్ యోజన పథకాన్ని పథకానికి అనుసంధానం చేసే అవకాశాలున్నాయి.

ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం

తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులకు ఈ పథకం కింద ప్రయోజనం చేకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారికి 250 గజాల స్థలంతో పాటు రూ. 5 లక్షలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయ నుంది. ప్రజాపాలన కార్యక్రమంలో తాండూరు, కొడంగల్ ప్రాంత ఉద్యమకారులకు ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తులు సమర్పించారు.

త్వరలో అమల్లోకి ప్రత్యేక యాప్

లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అప్లికేషన్(యాప్)ను రూపొందించింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఈ యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా రూపొందించాలని నిర్ణయించారు. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు ఈ యాప్ ద్వారానే ప్రక్రియ చేపట్టనున్నారు. ఇది సవరణల అనంతరం నవంబర్ మొదటి వారంలో అమలులోకి రానుంది.

ఇన్‌చార్జి మంత్రికి మంజూరి అథారిటీ?

జిల్లా ఇన్‌చార్జి మంత్రికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరి అథారిటీ ఇచ్చే అవకాశలు ఉన్నట్లు సమాచారం. నియోజకవర్గాలలో మండలాలు, పట్టణాల్లో వార్డుల నుంచి వచ్చిన జాబితాలను పరిశీలించి స్థానిక శాసన సభ్యులు కలెక్టర్‌కు పంపిస్తారు. కలెక్టర్ జిల్లా స్థాయిలో క్రోడికరించి జిల్లా ఇన్‌చార్జి, మంత్రికి పంపించి ఆమోదం తీసుకుంటారు. నవంబర్ మొదటి వారంలో ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమానికి పలువురు లబ్ధిదారులను ఎంపిక చేసే అవకాశాలున్నాయి.

న్యూస్ బాక్స్

నేడు ఎంఈవోలకు శిక్షణ

తాండూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా నేడు(మంగళవారం) ఎంఈవోలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టింది. పాఠశాలల ప్రక్షాళనలో భాగంగా హైదరాబాద్‌లోని కొమరం భీం ఆదివాసి భవనంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పటిష్టమైన విద్యా వ్యవస్థను కొనసాగించేందుకు పలు రకాల మార్పులు చేయనున్నారు. తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని తాండూర్, పెద్దేముల్, బషీరాబాద్, యాలాల, కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్ మండలాల ఎంఈవోలు శిక్షణకు హాజరుకానున్నారు.

నామమాత్రంగా ప్రజావాణి

నవాబుపేట, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రతీ సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నామమాత్రంగా నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో అనురాధ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఐదు శాఖల అధికారులు డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో అనురాధ, ఎంపీవో విజయ్‌కుమార్, ఉపాధిహామీ ఏపీవో లక్ష్మీదేవి, పశువైద్య శాఖ అధికారిణి కనకరాణి, ఎంఎస్‌వో బాలయ్య మాత్రమే హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు హాజరు కాలేదు. అధికారులు హాజరు కాకపోతే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యమకారుల ఫోరం
కీసర మండల అధ్యక్షుడిగా చీర వినోద్

కీసర, అక్టోబరు 28 (ఆంధ్యజ్యోతి): ఉద్యమ కారుల ఫోరం కీసర మండల అధ్యక్షుడిగా చీర వినోద్‌ను నియమిస్తూ మేడ్చల్ జిల్లా ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షుడు జిట్టా శ్రీనివాస్ సోమవారం నియమాక పత్రం అందజేశారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా?

- అడుగుకో గుంతతో పోతారం చౌరస్తా
- నిబంధనలు పాటించని బ్రిక్స్ పరిశ్రమ యాజమాన్యం
- రోడ్డుపైకి వ్యర్థాలు వదులుతున్న వైనం
- పట్టించుకోని అధికార యంత్రాంగం


కంకరతేలి గుంతలమయంగా బీటీ రోడ్డు


ప్రమాదానికి గురైన యువకుడు(ఫైల్)

మూడుచింతలపల్లి, అక్టోబరు 28: ఒకప్పుడు పల్లెలు అంటే ముందుగా గుర్తొచ్చేది ఆహ్లాదకరమైన వాతావరణం స్వచ్ఛమైన గాలి, పల్లె అందాలు. కానీ ప్రస్తుతం ఏర్పాటవుతున్న పరిశ్రమలతో పల్లెల రూపురేఖలు మారిపోతున్నాయి. మూడుచింతలపల్లి మండలంలోని పోతారం చౌరస్తా వద్ద ఏర్పాటైన శ్రీ వెంకటసాయి బ్రిక్స్ కంపెనీ ప్రజలు, ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. ఈ కంపెనీ సమీపం నుంచి ప్రయాణించాలంటే ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఈ కంపెనీ నుంచి వెలువడే మురుగునీరు, డ్రైనేజీ నీరును వదిపెట్టడంతో పోతారం చౌరస్తా నుంచి తుర్కపల్లి గ్రామానికి ప్రయాణించడానికి ఉన్న బీటీ లింకు రోడ్డు గుండా ప్రవహిస్తోంది. దీంతో కోట్లు వెచ్చించి నిర్మించిన బీటీ రోడ్డు మురుగునీటి ప్రవాహానికి ధ్వంసమైంది. ఫలితంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే రోడ్డుపై అధికారులు ప్రయాణం సాగిస్తున్నా ఇంత వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఆర్‌ఎండ్‌బీ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయితీ అధికారులు పట్టించుకుని రోడ్డు మరమ్మతులు చేసిన దాఖలాలు లేవని స్థానికులు అంటున్నారు. రాత్రివేళలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాపోతున్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు



రోడ్డుకు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. రోడ్డుపై ఏర్పడిన గుంతల ఫొటోలను తీసుకొని వెళ్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదు.

- వంగ శ్రీనివాస్‌రెడ్డి, మూడుచింతలపల్లి గ్రామస్తుడు

ప్రయాణించాలంటే భయంగా ఉంది



కూరగాయాలను విక్రయించడానికి ఈ రోడ్డుపై నగరానికి ప్రయాణించాలనంటే భయంగా ఉంది. రాత్రివేళ రోడ్డుపై ఏర్పడిన గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలబారిన పడుతున్నాం. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే రోడ్డు సమస్యను పరిష్కరించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి.

- దామోదర్‌రెడ్డి, పోతారం గ్రామస్తుడు (రైతు)


రోడ్డుపైకి మురుగు వదులుతున్న బ్రిక్స్ కంపెనీ

ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

ఈ సమస్యపై గ్రామస్తులు కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు సమస్యను పరిష్కరించకపోవడంపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం

రోడ్డు సమస్య మా దృష్టికి వచ్చింది. శ్రీ వెంకటసాయి బ్రిక్స్ కంపెనీ యజమాన్యానికి నోటీసులు జారీచేశాం. త్వరలోనే రోడ్డుకు మరమ్మతులు చేపడతాం. రోడ్డుపై కంపెనీ యజమాన్యం నీరు వదిలిపెట్టకుండా చర్యలు తీసుకుంటాం.

- ధన్‌రాజ్ ఆర్‌ఎండ్‌బీ ఏఈ

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి


గణేశ్(ఫైల్)

ఘట్‌కేసర్ రూరల్ అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ గేమింగ్‌లో డబ్బులు పోగొట్టుకొని ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఓ ఇంజనీరింగ్ విద్యార్థి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ పరశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కడారిగూడెం గ్రామానికి చెందిన గణేశ్(22) రాంపల్లిలో తన స్నేహితులతో ఉంటూ ఓ ప్రైవేటు కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. దసరా పండుగకు ఇంటికి వెళ్లి మరుసటి రోజు హైదారాబాద్‌కు వచ్చాడు. ఈనెల 23న ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని పురుగుల మందు తాగాడని అతడి స్నేహితుడు ఫోన్‌చేసి తల్లికి సమాచారం ఇచ్చి చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించాడు. గణేష్ చికిత్స పొందతూ సోమవారం మృతిచెందాడు. కాగా గణేష్ స్నేహితుల వద్ద అప్పులు చేసి మరి ఆన్‌లైన్ గేమింగ్ ఆడేవాడని, చేసిన అప్పులు చెల్లించలేక అతడు ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు బావిస్తున్నారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

వికారాబాద్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జిల్లాలో టాస్క్‌ఫోర్స్ బృందం దాడులు చేసి పేకాడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ మున్సిపల్ పరిధి మద్గుల్ చిట్టంపల్లి గ్రామ శివారులో పేకాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.21,570 నగదు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా సూర్య ప్రకాశ్‌కాలనీలో ఆటో ట్రాలీలలో అక్రమంగా పీడీఎస్ బియాన్ని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకొని వారి నుండి మొత్తం 7.8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న రెండు ఆటోలను సీజ్ చేసి వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తాండూరు: పట్టణంలోని కొడంగల్ రోడ్డు మార్గంలో మార్కండేయ కాలనీలో పేకాడుతున్నట్లు సమాచారం అందుకుని అక్కడికి వెళ్లి దాడులు నిర్వహించారు. ఏడుగురు పేకాడుతుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.16120నగదు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను యాలాల పోలీసులకు అప్పగించారు.

తాండూరు రూరల్: మండలంలోని అంతారంలో పేకాడుతున్న శాంతప్ప, దస్తప్ప, కృష్ణ, పురుషోత్తం, ఆంజనేయులును అదుపులోకి తీసుకున్నట్లు సీఐ సంతోష్‌కుమార్ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.10,090లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


వికారాబాద్: తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న తపస్ యూనియన్ నాయకులు

వికారాబాద్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీపీయూఎస్(తపస్) జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, మండల అధ్యక్షుడు రాఘవేందర్ గుప్తా అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రెండవ రోజు నిరసనలో భాగంగా సోమవారం వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, వెంకటేశం, శ్రీలతరెడ్డి, ప్రసాద్ కుమార్, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

పెద్దేముల్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయపరంగా రావాల్సిన డీఏ, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తపస్ మండల శాఖ అధ్యక్షుడు రాజేష్ పెద్దేముల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనందం, సంతోష్ కుమార్, సత్యం, వెంకటయ్య, అనిల్, శంకర్, యాదగిరి, వెంకటేస్, కవిత, జయశ్రీ పాల్గొన్నారు.

యాలాల: ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి లక్ష్మీకాంతరావు ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జి.బస్వరాజ్, జె.చంద్రశేఖర్, టి.శేఖర్, నర్సింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మండల బాధ్యులు అర్చన, ఎం.శంకర్ పాల్గొన్నారు.

పరిగి రూరల్: ఉపాధ్యాయుల డీఏ, పీఆర్‌సీ, పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం పరిగిలో టీపీయూఎస్ ఆధ్వర్యంలో పరిగి తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ పరిగి మండల అధ్యక్షుడు ఎస్.మధుసూదన్‌రావు, సాయిబాబా, లక్ష్మణ్, చంద్రమౌళి, బుచ్చిలింగం, వీణ, సంగీత పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్: మండల తపస్ నాయకులు మండల కేంద్రంలో సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాకారం మల్లయ్య, ముద్దాయిపేట వెంకటేశ్, బాకారం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దోమ: ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్రబహదూర్ కోరారు. తహసీల్దార్ పురుషోత్తంకు సోమవారం వారు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, నరేందర్‌రెడ్డి, గోపాల్, లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు. మండల విద్యాధికారి వెంకట్ ఉపాధ్యాయులకు సంఘీభావం తెలిపారు.

డీఏలను వెంటనే విడుదల చేయాలి

మేడ్చల్ టౌన్: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడప నవీన్ డిమాండ్ చేశారు. మేడ్చల్ తహసీల్దార్ శైలజకు సోమవారం ఉపాధ్యాయుల సంఘం నాయకులు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.


మేడ్చల్ టౌన్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న తపస్ నేతలు

రోడ్డుకు అడ్డంగా ఇసుక

- మాజీ ఎంపీటీసీ నిర్వాకం
- కాలనీవాసుల అవస్థలు


ఇంటి నిర్మాణానికి రోడ్డుకు అడ్డంగా పోసిన ఇసుక

పూడూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చీలాపూర్ గ్రామంలో చీలాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి తన ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక, రాళ్లు అక్కడ రోడ్డుపైనే ఇష్టానుసారంగా డంప్ చేయించాడు. ఆ మార్గం నుంచి ఎవరూ రాకుండా పూర్తిగా ఆ రోడ్డు మార్గాన్నే మూసివేశాడు. మూడు నెలలుగా దారి మూసి తాము ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోసార్లు సమస్యను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో సమస్య పరిష్కారం కావడంలేదని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ వీధిలో రోడ్డు అడ్డంగా వేసిన ఇసుక, రాళ్లు తొలగించాలని చీలాపూర్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, కాలనీవాసులు కోరుతున్నారు.

హైటెన్షన్ తీగల తొలగింపునకు మోక్షం


మంజూరు పత్రాన్ని అందజేస్తున్న తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు దుప్చర్ల గ్రామంలో 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ తీగలను తొలగించేందుకు మోక్షం లభించింది. గతంలో తాండూరు నుంచి బొంరాస్‌పేట్‌కు ప్రారంభంలో దుప్చర్ల గ్రామంలో 33 కేవీ హైటెన్షన్ తీగలను ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగినా ఎవరూ పట్టించుకోలేదు. గత రెండు దశాబ్దాలుగా గ్రామస్థులు విద్యుత్ తీగలను తొలగించాలని మొరపెట్టుకున్నా పనులు జరగలేదు. గ్రామం మధ్యలో నుంచి 33 కేవీ తీగలను తొలగించేందుకు ప్రభుత్వం ద్వారా రూ.10 లక్షల 18వేలతో పనులు చేపట్టేందుకు ఉత్తర్వులను గ్రామస్థులకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సోమవారం అందజేశారు.

సబ్సిడీపై రైతులకు స్ప్రింక్లర్ల అందజేత

కొడంగల్ రూరల్: ప్రభుత్వం నుంచి సబ్సిడీపై వచ్చిన స్ప్రింక్లర్లను నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఎ.తిరుపతి రెడ్డి సోమవారం రైతులకు అందజేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిట్లపల్లి గ్రామానికి చెందిన 16 మంది రైతులకు సబ్సిడీపై వచ్చిన స్ప్రింక్లర్లు అందజేశారు.

బడెంపల్లిలో వీధి నాటక ప్రదర్శన

దోమ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బడెంపల్లిలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ వీధి నాటక ప్రదర్శనకు మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం రూ.25వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అంతరించిపోతున్న వీధి నాటకాలకు పూర్వ వైభవం తీసుకురావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, బడెంపల్లి గ్రామ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బోగస్ ఓట్ల దరఖాస్తులను నిలిపివేయాలి

బంట్వారం (కోట్‌పల్లి) అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): కరీంపూర్ గ్రామంలో 80 బోగస్ ఓట్ల దరఖాస్తులు వెంటనే నిలిపివేయాలని కరీంపూర్ మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సుందరి అనీల్ అన్నారు. గ్రామస్తులతో కలిసి వికారాబాద్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు అదనపు కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొందరు వ్యక్తులు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని హైదారాబాద్‌లో ఉండే వారిని ఓటరు జాబితాలో బోగస్ ఓటరు దరఖాస్తులు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సాదత్, రవి, మాషయ్య, ఎల్లయ్య, ఫక్రోద్దీన్, బంధ్యయ్య, అబ్బు, కె.రాజు, బిచ్చయ్య, స్వామిదాస్ పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ సర్వే మొదటి దశ పూర్తి

వికారాబాద్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): సర్వే ఆఫ్ ఇండియా టీమ్ చేపట్టిన సర్వే మొదటిదశ పూర్తయిందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ అన్నారు. సర్వే ఆఫ్ ఇండియా టీమ్, డీటీసీపీ టీమ్, మునిసిపల్ సిబ్బందిని తన కార్యాలయంలో సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 10 రోజులుగా డ్రోన్ కెమెరాల ద్వారా ఈ సర్వే నిర్వహించి పూర్తిచేశారన్నారు. ఇట్టి సర్వే రిపోర్ట్‌ను ప్రభుత్వానికి పంపించి పూర్తి మాస్టర్ ప్లాన్ తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రాకేష్ రెడ్డి, డీపీవో వేణుగోపాల్, సర్వేఆఫ్ ఇండియా టీమ్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రహరీ క్లబ్ కమిటీ

బంట్వారం, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): బంట్వారం మోడల్ స్కూల్‌లో ప్రహరీ క్లబ్ కమిటీ ఏర్పాటు చేశామని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్యూలా సోమవారం ఓ ప్రకటన తెలిపారు. చైర్మన్‌గా బ్యూలా, వైస్ చైర్మన్‌గా ఫాలెయా పాతిమా, మెంబర్స్‌గా 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు (ఒక్కోక్లాస్‌కు ఇద్దరు), విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి పసుపుల శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుల్ పరమేశ్వర్ లను కమిటీగా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారి చెడు అలవాట్లుకు బానిసలుగా మారి ఉన్నతమైన చదువులకు దూరంగా అవ్వకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీలు వేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

కేటీఆర్, హరీశ్‌లు జైలుకెళ్లడం ఖాయం

(5వ పేజీ తరువాయి)

చెరువుల అభివృద్ధిపై సర్వే చేయించానని త్వరలోనే పనులను ప్రారంభిస్తామన్నారు. స్పీకర్ పదవి అంటే తిట్లు తక్కువ, అభివృద్ధి ఎక్కువ అని అన్నారు. పదేళ్లలో వికారాబాద్ ఏం అభివృద్ధి జరుగలేదన్నారు. కోట్‌పల్లి చెరువు అభివృద్ధి, సుందరీకరణ కోసం అడుగగానే ముఖ్యమంత్రి రూ. 110 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. అలాగే సోమవారం మోమిన్‌పేట మండల కేంద్రంలోని కాస్లాబాద్‌లో నందివాగు ప్రాజెక్టులో స్పీకర్ చేప పిల్లలను వదిలి మాట్లాడారు.

రూ. 850 కోట్లతో వికారాబాద్ చుట్టూ రింగ్ రోడ్డు

వికారాబాద్ చుట్టు రూ. 850 కోట్లతో రింగ్ రోడ్డు రాబోతుందని, 5 ఏళ్లలో వికారాబాద్‌ను భారీ ఎత్తున అభివృద్ధి చేస్తానని అన్నారు. సోమవారం వికారాబాద్ మార్కెట్‌లో రూ. 1.14 కోట్లతో నూతనంగా నిర్మించే 24 దుకాణాల సముదాయానికి భూమి పూజ చేసి కార్మికులకు దుస్తులను పంపిణీ చేసి మాట్లాడుతూ. అవసరమైతే మార్కెట్‌లో అవసరమైన ఇతర వసతులకు కూడా నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దెబ్బకి వాళ్ల ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్థం కావడం లేదన్నారు. వుడా ఏర్పాటుతో జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని పట్టణాలు, గ్రామాలలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలో ప్రజల సౌకర్యం కోసం అన్ని రకాల మౌళిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, మునిసిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ, కిషన్ నాయక్, మహిపాల్ రెడ్డి, ఎర్రవల్లిజాఫర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మత్స్యసంఘాల సభ్యులు, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

రైల్వే బ్రిడ్జి కింద వర్షపు నీరు తొలగింపు


రైల్వే బ్రిడ్జి కింద నీటిని తొలగిస్తున్న గ్రామస్తులు

మోమిన్‌పేట్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామ్‌నాథ్‌గూడుపల్లి సమీపంలో గల రైల్వేలైన్ అండర్ బ్రిడ్జి కింద గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు నీరు చేరింది. దీంతో వ్యవసాయ దారులు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందుల ఏర్పడుతున్నాయి. దీంతో గ్రామస్తులు స్వచ్ఛందంగా మోటార్ సాయంతో నీటిని తొలగించారు.

కబరిస్థాన్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగించాలి

మేడ్చల్ టౌన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పట్టణంలోని ఇందిరాగాధీ చౌరస్తా వద్ద ఉన్న ముస్లింల కబరిస్థాన్ పరిసరాల్లో అక్రమంగా డబ్బాలు ఏర్పాటు చేసిన వారి పైత తగు చర్యలు తీసుకుని వాటిని వెంటనే తొలగించాలని కోరుతూ స్థానిక ముస్లింలు సోమవారం మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. స్పందించిన కమిషనర్ నాగిరెడ్డి అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు.

సీఎంఆర్ లక్ష్యం చేరేనా?

(5వ పేజీ తరువాయి)

సమీక్షా సమావేశాలు నిర్వహించారు. అంతే కాకుండా అదనపు కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులతో కలిసి రైస్ మిల్లర్లను తనిఖీ చేసినా ఆశించిన ఫలితం కనిపించడం లేదు. జిల్లాలో ప్రతి సీజన్‌లోనూ నిర్దేశించిన లక్ష్యం మేరకు సీఎంఆర్ సేకరణలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి సీఎంఆర్ రూపంలో ప్రభుత్వానికి ఇంకా 17885.291 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేయాల్సి ఉంది. వానాకాలం సీజన్‌కు సంబంధించి 29675.218 మెట్రిక్ టన్నుల బియ్యం సీఎంఆర్ కింద ఎఫ్‌సీఐ అధికారులకు అప్పగించాల్సి ఉండగా, 23628.745 మెట్రిక్ టన్నులు మాత్రమే అప్పగించారు. ఇంకా 6046.473 మెట్రిక్ టన్నుల బియ్యం సీఎంఆర్ కింద ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంది. అదే యాసంగి సీజన్‌కు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లర్లు సీఎంఆర్ కింద 25020.026 మెట్రిక్ టన్నుల బియ్యం అందజేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 13181.208 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే అందజేశారు. ఇంకా 11838.818 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేయాల్సి ఉంది. సీఎంఆర్ అప్పగించడంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు వెనకబడిపోయారు.

నిల్వలపై అనుమానాలు

ఇదిలా ఉంటే, ఎఫ్‌సీఐ అధికారులు సరఫరా చేసే ధాన్యాన్ని సీఎంఆర్ చేసి సకాలంలో ప్రభుత్వానికి అప్పగిస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు లేవు. కాగా, ప్రభుత్వం సరఫరా చేసిన ధాన్యాన్ని కొందరు మిల్లర్లు పక్కదారి పట్టించి సొమ్ము చేసుకోవడం వంటి కారణాలతోనే సీఎంఆర్ లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మిల్లర్ల నుంచి లక్ష్యం మేరకు సీఎంఆర్ రాబట్టలేకపోవడంపై సంబంధిత అధికారుల ఉదాసీనతనే కారణమనే విమర్శలు కూడా ఉన్నాయి. మిల్లులకు సరఫరా చేసిన ధాన్యం మేరకు మిల్లుల్లో ధాన్యం నిల్వలు ఉన్నాయా ? లేవా ? అనే దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్ణీత గడువులోగా మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యం మేరకు సీఎంఆర్ సరఫరా చేయాలంటూ సంబంధిత ఉన్నతాధికారులు చేసిన వినతులు ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు ఇవ్వలేదనేది సుస్పష్టం. ఎప్పటి మాదిరిగానే ఈసారైనా లక్ష్యం మేరకు మిల్లర్ల నుంచి సీఎంఆర్ రాబట్టుకోవడంలో సంబంధిత అధికారులు ఏ మేరకు సఫలీకృతులవుతారనేది తెలియాలంటే మరో మూడు రోజులు వేచి చూడాల్సిందే.

పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

పరిగి రూరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివని పరిగి ఎస్‌ఐ సంతోష్‌కుమార్ అన్నారు. పోలీస్ అమర వీరుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పరిగి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పరిగి నెంబర్-1 పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో కార్యాకలాపాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

దౌల్తాబాద్: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం పోలీసు అమరవీరుల దినోత్సవంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసుల విధులు, న్యాయ చట్టాలు, కోర్టులు, డయల్ 1098, 100పై ఎస్‌ఐ రవిగౌడ్ అవగాహన కల్పించారు. అదే విధంగా బాలంపేట్ కస్తూర్బాగాంధీ పాఠశాలలో 'వివక్షణతో కూడిన మొబైల్ వాడకం' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు బహుమతులు అందజేశారు.

బొంరాస్‌పేట్: పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బొంరాస్‌పేట్ ఎస్‌ఐ అబ్దుల్ రవూఫ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలిసింగ్ విధానంపై వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసుల విధులు, ఆయుధాల నిర్వాహణ, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ కమాల్‌రెడ్డి పాల్గొన్నారు.


దౌల్తాబాద్: విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ రవి

సంక్షిప్తంగా..

సీఆర్‌పీకి ఆర్థిక సాయం

పరిగి రూరల్: అనారోగ్యానికి గురైన సీఆర్‌పీ అనంత్ విద్యాసాగర్‌కు పరిగి ఎంఈవో గోపాల్ ఎంఆర్‌సీ తరఫున ఆర్థిక సాయాన్ని అందజేశారు. పరిగిలోని ఆయన నివాసానికి సోమవారం వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ.45వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతరావు, జయరాం, రాజశేఖర్ రెడ్డి, గంగాధర్, మోహన్, శ్రీశైలం, చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరిగిలో బీజేపీ సభ్యత్వ నమోదు

పరిగి రూరల్: పరిగిలో సోమవారం నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు యాస్కి శిరీష 300 మందికిపైగా సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

శామీర్‌పేట: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారుల్లో రోడ్డు కనిపించనంతగా చెట్లు పెరిగాయన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వారం రోజులుగా వాటిని తొలగిస్తున్నట్లు తెలిపారు.

కమిషనర్‌కు ఘన వీడ్కోలు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ పట్టణ అభివృద్ధికి కమిషనర్‌గా సాబేర్‌అలీ కృషి మరువలేనివని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కమిషనర్ వీడ్కోలు సభలో సోమవారం ఆమె మాట్లాడారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా 14నెలలు పాటే పని చేసినప్పటికీ అనేక పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు.

తాండూరు డిప్యూటీ తహసీల్దార్‌గా సందీప్

తాండూరు రూరల్: తాండూరు డిప్యూటీ తహసీల్దార్‌గా సందీప్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కొన్ని నెలల క్రితం తాండూరు డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టాల్సి ఉండగా, గ్రూప్-1 పరీక్ష రాసేందుకు బాధ్యతలు స్వీకరించి వెళ్లారు. పరీక్షలు ముగియడంతో ఆయన విధుల్లో చేరారు. ఇంతకు ముందు ఆయన బహదూర్‌పుర షేక్‌పేట్ మండలంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించి మూడో పోస్టింగ్‌లో బదిలీపై తాండూరుకు వచ్చారు.

29న సామాజిక తనిఖీ ప్రజావేదిక

దోమ: ఈ నెల 29న దోమ మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు జాతీయ ఉపాధిహామీ 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మహేశ్‌బాబు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపాధిహామీ పనులు చేపట్టాలి

బొంరాస్‌పేట్: ఉపాధి హామీ పనులను చేపట్టాలని ఎంపీడీవో, ఎంపీవోతో కాంగ్రెస్ మండల నాయకులు సోమవారం సమావేశమయ్యారు. మండలంలోని వివిధ పంచాయతీ రోడ్ల వెంబడి పెరిగిపోయిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించేందుకు ఉపాధిహామీలో చర్యలు చేపట్టాలని కోరారు. చెరువులు, కుంటల్లో నీరు సమృద్ధిగా ఉండటంతో పంట కాలువలను ఉపాధిహామీలో చేపట్టాలన్నారు.

గ్రామాల్లో వైద్య కేంద్రాలు ప్రారంభం

మేడ్చల్ టౌన్: మండలంలోని ఘణాపూర్ మెడిసిటీ ఆసుపత్రి వారు సోమవారం రావల్‌కోల్, అక్బర్జానేట్ గిరిజన తండాల్లో ప్రత్యేక వైద్య సేవ కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రావల్‌కోల్ మాజీ సర్పంచ్ మహేందర్, వెంకటేశ్, స్థానిక నాయకులు అంకిత రవినాయక్ పాల్గొన్నారు.

వాటర్ క్వాలీటీపై అవగాహన

తాండూరు రూరల్: మిషన్ భగీరథ నీటి నాణ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి ప్రణీత్ అన్నారు. మిషన్ భగీరథ(గ్రిడ్) ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయి ప్రణీత్, ఏఈ ప్రతిభ ఆధ్వర్యంలో సోమవారం మిషన్ భగీరథ వాటర్‌మెన్‌లకు శిక్షణ అందించారు. ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ గురించి వారు వివరించారు.